

డైలీ హెల్త్ డైలీ

# ఈ వయసులో మొటిమలేమిటి..?

## హోమియో...

నాకు 40 ఏళ్లు. 58 కిలోల బరువుంటాను. నాకు బుగ్గలపై, నుదిటి మీద మొటిమల్లాంటి పొక్కులు వస్తున్నాయి. చాలా నొప్పిగా ఉంటున్నాయి. డాక్టర్‌కి చూపిస్తే మందులు ఇచ్చారు అవి వాడితే కడుపులో మంటగా ఉంటోంది. నా సమస్యకు సరైన మందులు ఉంటే తెలియజేయండి.

– వాణి, విశాఖపట్నం

మీకు వచ్చిన పొక్కులు మొటిమలే అయి ఉండొచ్చు. కొందరిలో యుక్త వయస్సులో కాకుండా 40 ఏళ్ల వయసులో కూడా హార్మోన్‌ల అసమతుల్యత ఏర్పడి మొటిమలు వస్తుంటాయి. ఇవి రకరకాలుగా ఉంటాయి. వీటిలో నొప్పితో వచ్చేవి, చీము కారేవి, ఎర్రగా గుంపులుగా వచ్చేవి ఉన్నాయి. నొప్పి తగ్గడానికి పెయిన్ కిల్లర్స్, యాంటీబయాటిక్ మందులు వాడటం వల్ల మీకు కడుపులో నొప్పి వచ్చి ఉండొచ్చు. మీ సమస్యకు హోమియోలో మందులున్నాయి. కాని మీకు మొటిమలు రావడానికి గల కారణాలను పూర్తిగా విశ్లేషించిన తరవాతే మందులు తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది కాబట్టి హోమియో వైద్యుణ్ణి సంప్రదించడం మంచిది.



కొందరిలో యుక్త వయస్సులో కాకుండా 40 ఏళ్ల వయసులో కూడా హార్మోన్‌ల అసమతుల్యత ఏర్పడి మొటిమలు వస్తుంటాయి. ఇవి రకరకాలుగా ఉంటాయి. వీటిలో నొప్పితో వచ్చేవి, చీము కారేవి, ఎర్రగా గుంపులుగా వచ్చేవి ఉన్నాయి. నొప్పి తగ్గడానికి పెయిన్ కిల్లర్స్, యాంటీబయాటిక్ మందులు వాడటం వల్ల మీకు కడుపులో నొప్పి వచ్చి ఉండొచ్చు.

నాకు 26 ఏళ్లు. నాలుగు నెలల క్రితం హెర్నియా సర్జరీ జరిగింది. ఆ సర్జరీకి సంబంధించిన టెస్టులలో ఎడమ కిడ్నీలో చిన్న రాయి ఉందని తెలిసింది. కాని డాక్టర్ దానికి ఏ మందులు ఇవ్వలేదు. ఆ రాయి కరిగిపోవడానికి ఏమైనా మందులు ఉంటే తెలియజేయండి.

– కె.రాజశేఖర్, అనంతపూర్

కిడ్నీలో 3-4 మి.మీల పరిమాణానికి మించని రాళ్లు ఉంటే... ఎక్కువగా నీటిని తీసుకోవడం వలన అవి కరిగి మూత్రం ద్వారా సులభంగా బయటకు వచ్చేయడానికి అవకాశాలు ఎక్కువ. హోమియో మందులు 8మి.మీల కంటే తక్కువ పరిమాణంలో ఉన్న రాళ్లను మాత్రమే శరీరం నుంచి బయటకు పంపించగలవు. అలాగే మూత్రపిండాల్లో తిరిగి రాళ్లు ఏర్పడకుండా కూడా చేయగలవు. మీకు కిడ్నీలో చిన్న రాయి ఉందని, డాక్టర్ ఏ మందులు ఇవ్వలేదని తెలిపారు. అంటే రాయి 3-4 మి.మీ కంటే చిన్నవి ఉండొచ్చు. మీరు ఎక్కువగా నీటిని తీసుకుంటే సరిపోతుంది. ఒకవేళ రాయి పరిమాణం ఎక్కువ ఉన్నట్లయితే 'బెరిబెరిస్ వల్గారిస్' మదర్ టించర్‌ను రోజుకు రెండు సార్లు 10-15 చుక్కలు గ్లాసు నీటిలో వేసి తీసుకోండి. రాయి కదిలినప్పుడు నొప్పి వస్తుంది కాబట్టి నొప్పి నుంచి ఉపశమనానికి బెల్లడోనా 30 పొటెన్సీలో వాడండి.

నాకు మూడేళ్ల క్రితం ఒక వేడి గడ్డ వచ్చింది. అది మోషన్ కూర్చునే భాగం పక్కన వచ్చింది. గత ఏడాది చెన్నై వెళ్లి ఆపరేషన్ చేయించుకున్నాను. కాని ఫలితం లేదు. గడ్డ తగ్గలేదు, ముందులాగే దాని నుంచి చీము, రక్తం కారుతోంది. ఎంతమంది డాక్టర్లను కలిసినా, ఎన్ని మందులు వాడినా ప్రయోజనం కనబడలేదు. దయచేసి హోమియోలో ఈ సమస్యను తగ్గించే మందులు ఉంటే తెలియజేయండి. మాంసం, చేపలు, గుడ్లు, శనగపిండి, నూనె వస్తువులు, మసాలాలు అన్నీ తినడం మానేశాను.

– వై.రవికుమార్, శ్రీశైలం



డాక్టర్ రాజశేఖర్, ష్యూర్‌కేర్ హోమియోపతి

యానల్ కెనాల్‌కు దగ్గరగా చర్మంపై గడ్డలా వచ్చి చీము, రక్తం కారుతుంటే అది ఫిస్టులా అయి ఉండొచ్చు. ఫిస్టులా అంటే అసాధారణ రీతిలో ఒక భాగం నుంచి మరో భాగానికి ఏర్పడిన గొట్టం వంటి అమరిక. ఇలాంటి అమరిక యానస్‌కి పక్కన ఉండే చర్మం మధ్యలో ఉన్నట్లయితే 'ఫిస్టులా ఇన్ యానో' లేదా 'యానో రెక్టల్ ఫిస్టులా' అంటారు.

ఈ యానో రెక్టల్ ఫిస్టులాలో గొట్టానికి ఒకవైపు యానస్‌లోకి, రెండవ వైపు చర్మంలోకి ఉంటుంది. దీని వల్ల ఆనస్ చుట్టుపక్కన ఉన్న ప్రదేశంలో నొప్పి, వాపు, గడ్డలా అనిపించడం, మోషన్‌కి వెళుతున్నప్పుడు నొప్పి ఎక్కువగా ఉండటం, ఆ ప్రదేశం నుంచి చీము, రక్తం పడటం, నీళ్ల విరేచనాలు, జ్వరం, నీరసించిపోవడం వంటి లక్షణాలతోపాటు మానసికంగా కుంగిపోతారు.

**కారణాలు:**

- ఆ ప్రదేశంలో గతంలో చీము గడ్డ రావడం
- దెబ్బ తగలడం
- యానల్ ఫిషర్స్ ఉండటం
- యానస్‌కు సంబంధించిన ఇన్‌ఫెక్షన్
- కార్న్ డిసీజ్ వంటి ఇన్‌ఫ్లమేషన్ వల్ల
- ఆనల్ కెనాల్‌లో ఉండే మొలలు బయటకు వచ్చినప్పుడు
- రోగ నిరోధక శక్తి తగ్గినప్పుడు
- ఎక్కువ కాలం మలబద్ధకంతో బాధపడుతుండటం

హోమియోలో ఫిస్టులా సమస్యకు చాలా మందులున్నాయి. మీరు కాల్కేరియా ఫాస్ 200 మూడు రోజులకు ఒక డోసు, ప్రతి 15 రోజులకు ఒక డోసు హెపర్ సల్ఫ్ 1ఎమ్ వాడినట్లయితే తప్పకుండా ఫలితం ఉంటుంది.

మీ సాధారణ ఆరోగ్య సమస్యలకు హోమియో చికిత్సా విధానంలో సలహాల కోసం రాయండి:
మా చిరునామా: హోమియో కౌన్సెలింగ్,
సాక్షి ఫ్యామిలీ, సాక్షి తెలుగు దినపత్రిక, 6-2-249/1,
సాక్షి టవర్స్, రోడ్ నంబర్-1, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
ఇ-మెయిల్: health@sakshi.com
(గమనిక: మెయిల్‌లో పంపేవారు సబ్జెక్ట్‌లో homeo అని రాయండి)